
సిరిసిరిమువ్వ
కె. విశ్వనాథ్

నటీనటులు

చంద్రమోహన్
సత్యనారాయణ
దేవదాసు
రమణమూర్తి
సాక్షి రంగారావు
అంకిపీడు ప్రసాద్
రాంబాబు

జయప్రధ
రమాప్రభ
నిర్మల
ఫణి
కవిత
N. D. లక్ష్మి
మణికుమారి

అతిథి నటుడు

అల్లు రామలింగయ్య

'సిరిసిరి మువ్వ' చిత్రంలోని పాటలు పాలిడార్ రికార్డుల్లో వినండి.

వెల : *15* పైసలు



రెండు మాటలు....

చాలా కాలంగా సంగీత, నృత్య ప్రధానంగా ఒక చిత్రం తీయాలని నా సంకల్పం .... దానికి ప్రాణం పోసింది శ్రీ రామకృష్ణా రెడ్డిగారు.

వారు, వారి సహచరులు నిర్మించిన చిత్రమే ఈ "సిరిసిరి మువ్వ".

ఇందులో "మువ్వ"లై ధ్వనించిన నటీనటులు, ఆ సవ్వడిని శ్రావ్యంగా వినిపించేలా సహకరించిన సాంకేతిక నిపుణులు, ఆ "మువ్వ"లను "సిరిసిరి మువ్వ" లు చేసిన నవయుగ పంపిణీదారులు, ఈ చిత్ర నిర్మాణంలో సహాయ పడిన అశేష ప్రజానీకం—

వీరందరితో బాటు—

రసహృదయులూ, కళాత్మక దృష్టితో తీసిన చిత్రాలను అభిమానించి, ప్రోత్సహించే మీరుకూడా ఈ చిత్రంలో భాగస్వాములని మనసారా విశ్వసిస్తూ— మీ

విశ్వనాథ్

ఎనిమిది పాటలు - నాలుగు మాటలు

సిరులొలికే పల్లెటూరు అది. కళలకుకూడా నిలయం ఆ గ్రామం. సంగీత సరస్వతి తాండవమాడే యింట పుట్టాడు రుద్రయ్య. ఇప్పుడతను రోగిష్టి అయినాడు. పక్షవాతంతో బాధ పడుతున్నాడు. అతనికి మొదటిభార్యకూతురు హైమ అంటే పంచప్రాణాలు. రెండో భార్య – హైమపట్ల కథల్లో చెప్పుకునే నిజమైన సవతి తల్లిలాగే వ్యవహరిస్తున్నది. హైమ చిన్నప్పట్నుంచీ సంగీతమంటే చెవి కోసుకుంటూ వుంటుంది.

ఆ వూళ్లో శ్రీరామనవమి ఉత్సవాలు వచ్చాయి. దేవుడు రథమెక్కి ఊరేగుతున్నాడు. వీథులన్నీ జనంతో సంబరాలతో కిట కిట లాడుతున్నాయి. వారాలు చేసుకు బతికే యువకుడు సాంబయ్య డప్పువాయిద్యంలో ప్రవీణుడు. ఆ ఊరేగింపులో సాంబయ్య డప్పువాయిస్తూ పాడుతున్నాడు.

పాట : 1 | పాడినవారు

యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, | పట్టాభి & కోరస్

ఊరేగినావాడే ఊరేలినావాడే
ఊరూ పేరున్నవాడు, ఉన్నవాడూ వాడే
మా వూరి దేవుడమ్మా
చల్లంగ మమ్మేలు రాముడమ్మా ॥మా వూ॥
మా వాడ వెలసినాడు
మా వారి గాంచినాడు
మహిలోపల దేముడై
మహిమలెన్నో చూపినాడు ॥మా వూ॥
మహాప్రభో నీ మహిమ తెలియగా
మానవు లెంతటివారు
పరమాత్మా నీ భజనకు
పిలిచితే బద్దకమని పలికేరు
చర్మపుతిత్తులే శాశ్వత మనుకొని

చంచలమతు లయ్యేరు.
హరిలో రంగ హరి
హరిలో రంగ హరి
ఒక మాట ఒక బాణం అన్నాడు
ఒక సీతమ్మనే ఏలుకున్నాడు
మడేలోడి మాటైనా మన్నించాడూ
అడవికంపి సీతమ్మను ఆదర్శం నిలిపిపాడు
॥మా వూరి॥

ఓ హోయ్ రాములు
సా హోయ్ సాములు
పడతా పడతా నేను
పప్పుదాకలో పడతా
పడతా పడతా నేను
పాతరగోతిలో పడతా
సీతమ్మప్పో.... హనుమంతప్పా
హనుమంతప్పో—సీతమ్మప్పా
ఓ హోయ్ రాములు
సాహోయ్ సాములు
మా ఆడపడుచులు మా తల్లులు సీతమ్మలు
మగసిరిగల దొరలంతా మా తండ్రులు రామయ్యలు
లేదూ రావణబాధ రాదు మాకు ఏ కొరత
రాముడే దేముడైన
రామాయణమే మా కథ ॥మా వూరి॥

రథోత్సవంలో సాంబడి నైపుణ్యాన్ని హైమ గమనించింది. ఆ మర్నాడు వాళ్ళింటికి భోజనానికి వచ్చినపుడు అతనితో "నిన్న ఊరేగింపులో డప్పు గొప్పగా వాయించావు.నాకెంతో నచ్చింది"అన్నది మూగాభినయం చేస్తూ.

ఏవరితో ఏ మాట చెప్పుకోవాలన్నా సంజ్ఞలే ఆమెకు ఆధారం. రెండో ఏట మాట పడిపోయింది.

"మీకు నచ్చిందా అమ్మాయిగారూ?" అడిగాడు **సాంబడు.**

"ఔను" అంటూ నవ్వింది.

సాంబడు వూరిచివర కొండమీద గుడిలో వుంటున్నాడు. అతనికెవరూ లేరు.

హైమకు వీచేగాలిలోను, కదిలే ఆకుల్లోను సంగీతం వినిపిస్తోంది. ఒళ్ళు పులకరిస్తోంది. మువ్వలు తెచ్చుకొని దొడ్లో ఎవరూ చూడకుండా కాళ్ళకు కట్టుకొని ఆడుతూ ఊహాలోకాల్లో తేలిపోతోంది.

పాట నెం : 2 పాడినవారు :

పి. సుశీల యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఝుమ్మంది నాదం
సైఁ యంది పాదం
తను వూగింది ఈ వేళ
చెలరేగింది ఒక రాసలీల ॥ ఝుమ్మంది ॥
ఎదలోని సొదలా ఎలదేటి రొదలా
కదిలేటి నదిలా కలల వరదలా
చలితలలిత పద కలిత కవిత లెద
సరిగమ పలికించగా స్వర మధురిమ లొలికించగా
సిరిసిరి మువ్వలు పులకించగా ॥ ఝుమ్మంది ॥

నటరాజ ప్రేయసి నటనాల ఊర్వశి
నటియించు నీవని తెలిసి
ఆకాశమై పొంగె ఆవేశం
కైలాసమే వంగె నీకోసం ॥ఝుమ్మం

మెరుపుంది నాలో
అది నీమేని విరుపు
ఉరుముంది నాలో
అది నీ మువ్వ పిలుపు
చినుకు చినుకులో చిందులయలతో
కురిసింది తొలకరిజల్లు
విరిసింది అందాల హరివిల్లు
ఈ పొంగులే ఏడు రంగులుగా ॥ఝుమ్మం

పాట అయిపోయినా, దొడ్లో కొబ్బరి మొక్కలకిం ఇంకా ఆడుతూనేవుంది. హైమ పినతల్లి మువ్వల సవ్వ విని దొడ్లోకివచ్చి పరవశించి ఆడుతున్న హైమన చూసింది. పళ్ళు బిగించింది. కళ్ళు పెద్దవి చేసింది. క్షా కంచు తీసుకొచ్చి కాలిమీద వాత వేసింది. పాపం-విర్రాగు రాలు, హైమ ఎవరితో చెప్పుకుంటుంది తన మూగవేదన

హైమకు పెళ్ళి సంబంధం చూశారు. సాంబడికి తెలి
ది. "అమ్మాయిగారూ, పెళ్ళి చేసుకుంటున్నారా?" అని
గాడు.

సిగ్గుతో ఆమె తల వంగిపోయింది. మౌనంగానే
నంటూ తల వూపింది.

"మీ పెళ్ళికి వెండిమువ్వలు కానుకగా యిస్తాను
మ్మాయిగారు. పట్నం వెళ్ళి తెస్తాను. అంతవరకూ పెళ్ళి
కోకండేం?" అన్నాడు.

సాంబడి మంచి మనసుకు ప్రేమాదరాలకు హైమ
హృదయం కదిలింది. అతనెవరు? తనెవరు? తనంటే
తనికి ఎందుకింత యిష్టం? సాంబడు పట్నం వెళ్ళాడు.
డి, పాడి డబ్బు సేకరించాడు. వెండి మువ్వలు కొన్నాడు.
డు వెళ్ళేసరికి అమ్మాయిగారు పల్లకీలో వుంది. ఆనం
గా, తృప్తిగా ఆపల్లకీ వెంట వెడుతూ పాడుతున్నాడు.

పాట : 3

పాడినవారు :
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అందానికి అందం ఈ పుత్తడి బొమ్మ
అందరికీ అందనిదీ పూచిన కొమ్మ
పుత్తడిబొమ్మా .... పూచినకొమ్మా ॥అందానికి॥

పలకమన్నా పలకదీ పంచదార చిలక
కులుకే సింగారమైన కొలసిగ్గుల మొలక
ఎదకన్నా లోతుగా పదిలంగా దాచుకో
నిదురించే పెదవిలో పదముందీ పాడుకో
పుత్తడి బొమ్మా ... పూచిన కొమ్మా ... ॥అందానికి॥

ఆ రాణి పాదాల పారాణి జిలుగులో
నీ రాజభోగాలు పాడనీ తెలుగులో
ముడి వేసిన కొంగునే గుడివుంది తెలుసుకో
గుడిలోని దేవతవి గుండెలో కలుసుకో
పుత్తడి బొమ్మా .... పూచిన కొమ్మా ॥అందానికి॥

సాకీ॥ ఈ జన్మకింతే ఇలా పాడుకుంటాను
ముందు జన్మవుంటే ఆ కాలి మువ్వనై పుడతాను

పుత్తడి బొమ్మా .... పూచినకొమ్మా ॥అందాని॥

అది నిజంగాదు. తను కలగన్నాడు. నవ్వుకుంటూ వచ్చాడు. ఊళ్ళో అమ్మాయిగారి పెళ్ళి గుళ్ళో తను వచ్చే సరికి జరుగబోతున్నది నిజంగానే. పెళ్ళి కొడుకుని చూశాడు. వాడెవడో ఎంతటి తుచ్ఛుడో సాంబడు అంతకు ముందు జరిగిన ఒక సంఘటనలో చూశాడు. ఆ మాటే అక్కడున్న వారందరితోను, రుద్రయ్యతోను చెప్పాడు. అతని మాటల్లో రుద్రయ్యకు సత్యం ధ్వనించినా, ఆయన్నీ సాంబయ్యనీ ఎవరూ లెక్కచెయ్యలేదు. సాంబడ్ని తోసేశారు. విధిలేక నమ్మిన దైవాన్ని పిలుస్తున్నాడు – ఆవేదనతో. ఆవేశంతో ....

పాట : 4 పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

రా దిగిరా దివినించి భువికి దిగిరా
రా దిగిరా దివినించి భువికి దిగిరా
రామ హరే శ్రీరామ హరే
రాతిబొమ్మకు రవ్వలు పొదిగి
రామ హరే శ్రీరామ హరే అని
పట్టిన హారతి చూస్తూ ఏమీ
పట్టనట్టు కూర్చుంటే చాలదు ॥రా
అలనాటి ఆ సీత ఈ నాటి దేవత
శతకోటి సీతల కలబోత ఈ దేవత
రామచంద్రుడా కదలిరా
రామబాణమే వదలరా
ఈ ఘోర కలిని మాపరా
ఈ క్రూర బలిని ఆపరా ॥రా

పెళ్ళికొడుకు తరపు వాళ్ళు, రుద్రయ్య మేనల్లు సాంబడిని భరించలేక ఆ మండపంలోంచి బయటికి గెం శారు.

వెళ్ళి నటరాజ విగ్రహం ముందు పడ్డాడు. అతనిలో ఆవేశం చిందులు తొక్కింది. ఉడుకు రక్తం ఉరకలెత్తింది.

నటరాజా శత సహస్ర రవి తేజా
నటగాయక వైతాళిక మునిజన భోజా
దీనావన భవ్యకళాదివ్య పదాంభోజా

చెరిసగమై రసజగమై
చెలగిన నీ చెలిప్రాణము
బలిపశువై యజ్ఞవాటి
వెలి బూడిద అయిన క్షణము
సతీ వియోగము సహించక—దు
ర్మతియౌ దక్షుని మదమడంచగ
ఢమఢమ ఢమఢమ ఢమరుక ధ్వనుల
నమక చమక యమగమక లయంకర
సకలలోక జర్జరిత భయంకర
వికట నటత్పద విస్ఫు లింగముల
విలయ తాండవము సలిపిన నీవే
శిలవే అయితే పగిలిపో
శివుడే అయితే రగిలిపో.

నానా గొడవ జరిగి పోలీసులు రావడంతో పెళ్ళి ఆగిపోయింది. మోసం చేసిన వ్యక్తిగా పెళ్ళికొడుకుని పోలీసులు పట్టుకెళ్ళారు.

జరిగిన అవమానం రుద్రయ్యను మంచ మెక్కించింది. హీనస్థితిలో వున్నాడు. భార్య, మేనల్లుడు పట్నం వెళ్ళారు. రుద్రయ్య తనచెంతవుండి ఉపచర్యలుచేస్తున్న ముద్దుల కూతురు హైమనూ, సాంబడ్నీ చూశాడు. ఏదో చెప్పాలనుకున్నాడు. నోటిలో మాట నోట్లోనే వుండి పోయింది. కన్ను మూశాడు.

హైమకు ఇపుడు దిక్కు సాంబడే అయినాడు.

పాట : 6 పాడినవారు :
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం & కోరస్

ఎవరికెవరు ఈ లోకంలో ఎవరికి ఎరుక
ఏ దారెటు పోతుందో ఎవరినీ అడగక ॥ఎవరి॥
వాన కురిసి కలిసేది వాగులో
వాగువంక కలిసేదీ నదిలో —
కదిలి కదిలి నదులన్నీ కలిసేది కడలిలో
కానీ, ఆ కడలి, కలిసేది ఎందులో

జోరుపెయ్ బార్ సెయ్ కోరంగి రేవుకెయ్ కోటిపల్లి
రేవుకై ॥ఎవరి॥

ఆ వూరినుంచి రేవుదాటి హైమతో పట్నంవచ్చాడు సాంబడు. ఉండటానికి అద్దె యింటికోసం తిరిగాడు. ఒక యింటి యజమాని వేసిన చచ్చు ప్రశ్నలకు తన్న బోయాడు కూడా. "మనం వూళ్ళోనే ఉండద్దు" అన్నది ఆమె. "ప్రకృతిమధ్య ఏ చెట్టునీడనో బతుకుదాం" అన్నది.

నది వొడ్డున – నీళ్ళ గలగల, ఆకుల సవ్వడి, కోకిల గానం ఆమెకు ఆనందం కలిగించాయి. వాటి పిలుపు లోని ఆంతర్యం ఏమిటని సాంబడ్ని అడిగింది.

పాట : 6 పాడినవారు :

పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఒడుపున్న పిలుపు
ఒదిగున్న పులుపు
ఒక గొంతులోనే పలికింది – అది
ఏ రాగమని నన్నడిగింది ॥ఒడు॥

అది మనవూరి కోయిలమ్మా
నిన్నడిగింది కుశలమమ్మా –
నిజమేమొ తెలుపు
నీ మనసు తెలుపు
ఎగిరేను మన వూరివైపు – అది
పదిమంది కామాట తెలుపు ॥ఒడు॥

* * *

గోదారల్లే – ఎన్నెట్లో
గోదారల్లే, ఎల్లువ
గోదారల్లే, ఎదలో ఏదోమాట –
రొదలో ఏదో పాట – ॥గోదా॥

అలలా ఎన్నెల గువ్వా
ఎగిరెగిరి పడుతుంటే

గట్టుమీద రెల్లు పువ్వా
బిట్టులికి పడుతుంటే
ఏటివార లంకలోనా
ఏటవాలు డొంకలోనా
వల్లంగి పిట్టా పల్లకిలోనా!
సల్లంగ మెల్లంగ ఊగుతుంటే ॥గోదా॥

చివరికి జనార్ధనస్వామి గుడి మండపంలో యిద్దరూ కలసి మకాంపెట్టారు. సాంబడి ఆరోగ్యం అస్తవ్యస్తంగా ఉంది. హైమ కవిపెట్టి డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళింది. ఆయన అతనికి టి. బి. అని చెప్పిన విషయం ఆమెకు తెలియనివ్వలేదు. తీరా మకాంకు వచ్చాక ఆమెకవిపెట్టింది. మందులు కొందామంటే డబ్బులేదు. ఒకరోజు తనను థియేటర్లో నృత్యం చెయ్యమని అడగటానికి వచ్చిన సాంబాబును కలుసుకుంది. ఉదార హృదయుడయిన ఆ యువకుడు ఆమె నృత్య ప్రదర్శనం ఏర్పాటు చేశాడు. ఆమెకు తెలీకుండా సాంబడుకూడా ప్రదర్శన యివ్వటానికి అక్కడికే వచ్చాడు.

పాట : 7 పాడినవారు
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఝణన ఝణన నాదంలో, ఝళిపించిన పాదంలో
జగము జలదరిస్తుంది, పెదవి పలకరిస్తుంది.
గజ్జె ఘల్లు మంటుంటే
గుండె ఝల్లు మంటుంది
గుండె ఝల్లు మంటుంటే
కవిత వెల్లు వవుతుంది ॥గజ్జ॥

అమరావతి శిల్పంలో
అందమైన కళలున్నాయి
అవి - నీలో - మిల మిల మెరిసే

ఆరకన్నుల కలలై నాయి
నాగార్జున కొండ కోనలో
నాట్యరాణి కృష్ణవేణి
నీ విరుపుల మెరుపులలో
నీ పదాల పారాణి ॥గజ్జె॥

తుంగభద్ర తరంగాలలో
సంగీతం – నీలో – వుంది
రంగ రంగ వైభవంగా
పొంగి పదం పాడిస్తుంది
అచ్చ తెలుగు నుడికారంలా
మచ్చలేని మమకారంలా
వచ్చినదీ కవితాగానం
నీ విచ్చిన – ఆరవ ప్రాణం ॥గజ్జె॥

సాంబడిపాట, ఆమె ఆట అంతా మెచ్చుకున్నారు. వచ్చిన డబ్బుతో మందులు కొంది. మంచి డాక్టరుకి సాంబడ్ని చూపించింది. అతని ఆరోగ్యం కోలుకుంది. 'ఇంతమంచి అమ్మాయిగార్కి అన్ని విధాలా తగిన వరుడు రాంబాబుగారే' అని నిర్ధారణ చేసుకొని హైమనిచ్చి పెళ్ళి చేస్తానని అతనికి వాగ్దానం చేశాడు సాంబడు.

ఆమె విన్నది. ఏమీ మాట్లాడలేదు. ఆ రాత్రి మంచం పంలో ....పడుకుందామె. దూరంగా కింద సాంబడు పడు కున్నాడు. మండపం గోడకు మువ్వలు వేళ్లాడుతున్నాయి. కింద డప్పు ఉంది. గాలికి మువ్వలువచ్చి డప్పుమీద పడ్డాయి. ఆ సవ్వడికి ఏదో ఆలోచిస్తూన్న హైమ అటు చూసింది. నాదం, లయల కలయిక ఆమెలో చక్కటి ఆలోచన తెచ్చింది. అవును .... తనకు తగిన వరుడు

పొందడే। తనవి అర్థం చేసుకున్నవాడు, ఆదరించినవాడు, తన జీవితాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా చేయ గలిగేవాడు అతనే। అతనే తన భర్త.

పాట : 8

పాడినవారు :

పి. సుశీల ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

రారా స్వామి రారా
యదువంశ సుధాంబుధి చంద్ర
స్వామి రారా
శతకోటి మన్మధాకారా
స్వరరాగ సుధారస వీరా
స్వామి రారా
నా పాలి దిక్కు నీవేరా
నీ పదములంటి మ్రొక్కేరా
నీ దానరా రావేలరా నన్నేలరా
భరత శాస్త్ర సంభరిత పదద్వయ
చరిత నిరత సుమధుర మంగళ గళ రారా

స్వామీ రారా ॥ రా

రాగాలెన్నో పండిన గారాల నీ మెడలో
అనురాగ మాలికలే వేయాలని
నీ చల్లని చరణాలు చల్లిన కిరణాలలో
రేపటి కోసం చీకటి రెప్పల తెర తీయాలని
పిలిచాను ఎదుట నిలిచాను
కోరి కోరి నిన్నే వలిచాను ॥ పిలి ॥

గంగ కదిలివస్తే కడలి ఎలా పొంగిందో
యమున సాగివస్తే ఆ గంగ ఏమి పాడిందో
ఆమని వచ్చిన వేళ అవని ఎంత మురిసిందో

మోహన వేణువు తాకిన మోవి ఎలా మెరిసిందో
ఊగింది తనువు అలాగే
పొంగింది మనసు నీలాగే
కృతి కలిపిందెన్నడో సిరిమువ్వల సవ్వడిలో
జత కలిపిందిప్పుడే ఆ గుడిలో, నీ ఒడిలో
మువ్వనై పుట్టాలని అనుకున్నా నొకనాడు
దివ్వెనై నీ వెలుగులు రువ్వనీ యీ నాడు ॥పిలి॥

ఇది కథకు ముగింపుకాదు. ముగింపు ఇంకా పది గజాల ముందుంది. మొదటి పాటకీ చివరి పాటకీ మధ్యలో మిమ్మల్ని కవ్విస్తూ, కదిలిస్తూ కంట తడి పెట్టిస్తూ నవ్విస్తూ హాయిగా సాగిపోయే కమ్మని కథ వుంది.

ఇపుడు మీరు చదివిన పాటలూ, ఈ చిన్న కథ - మీ మనసును రంజింపచేస్తే, - తద్వారా మీకొక చక్కని అనుభూతి కలిగితే అది మీ తోటి ప్రేక్షక లోకానికి అందజేయండి. మీ ఆనందానుభూతిని నలుగురికీ పంచండి. ఈ చిత్రంలో వున్న మంచిని పెంచండి.

సాంకేతిక నిపుణులు

ం	: K. V. మహాదేవన్	ప్రొడక్షన్	: V. పట్టాభి, M. రామారావు.
ు	: వేటూరి సుందరరామ్మూర్తి	పబ్లిసిటీ ఇన్‌ఛార్జి	: మోహన్‌కుమార్
డినవారు	: P. సుశీల. S. P. బాల సుబ్రహ్మణ్యం, పట్టాభి.	పబ్లిసిటీ డిజైన్స్	: గంగాధర్
సంభాషణలు	: వేటూరి, జంధ్యాల	సహకార దర్శకుడు	: M. భీమేశ్వరరావు
కళ	: తోట	నిర్మాణపర్యవేక్షణ	: ఏడిద నాగేశ్వరరావు, B. A.
నృత్యం	: వసుమూర్తి	ఫొటోగ్రఫీ	: V. S. R. స్వామి. W. I. C. A.
రూపకల్పన	: జయకృష్ణ	సమర్పణ	: చింతా రామకృష్ణారెడ్డి
కాస్ట్యూమ్స్	: K. సూర్యారావు	నిర్మాతలు	: కర్రి అచ్చారెడ్డి, N. భాస్కరరెడ్డి, U. చినవీర్రాజు.
కూర్పు	: K. బాబూరావు	కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం	} K. విశ్వనాథ్. B. Sc.
స్టిల్స్	: D. రాధాకృష్ణమూర్తి		

స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ [illegible] యవాడ-520004, ఫోన్ నెం. 75302


చింతారామకృష్ణారెడ్డి సమర్పించు
గీతాకృష్ణా కంబైన్స్
సిరిసిరిమువ్వ
ఈస్ట్మన్ కలర్
దర్శకత్వం కె.విశ్వనాథ్